పత్రికాప్రకటన రాజమహేంద్రవరం, సెప్టెంబర్ 15, 2018.

**జిల్లాలో ఓటర్లు చైతన్యం విస్తృత స్థాయిలో జరగాలి.**

**విద్యా సంస్థలలో క్యాంపస్ యంబాసిడర్స్**

**మరియు లిటరసీ క్లబ్స్ ప్రోత్సహించాలి.**

**ఏజెన్సీ నియోజకరవర్గంలో ఎన్నికల సమన్వయ టీములు ఏర్పాటు చేయాలి.**

– జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా.

జిల్లాలో ఓటర్ల సవరణలో భాగంగా ఓటర్లుగా చైతన్యం మరియు భాగస్వామ్యం పై విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా ఆదేశించారు. శనివారంనాడు ఓటర్ల జాబితా సవరణ కార్యక్రమాలపై రాజమహేంద్రవరం మున్సిపల్ కార్యాలయం నుండి జిల్లాలోని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలక్టరు మాట్లాడుతూ జిల్లాలో SVEEP ( సిస్టమేటిక్ ఓటర్స్ ఎడ్యూకేషన్ అండ్ ఎలక్టోరల్ పార్టిసిపేషన్ )కార్యక్రమం అమలులో కొన్ని విద్యా సంస్థలు నిర్లక్ష్యం వహించటం పట్ల కలక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ మేరకు జిల్లాలోని సాంకేతిక విద్యా శాఖ మరియు ఇంటర్మీడియేట్ విద్యా శాఖ ఆర్‌జేడిలు, మరియు డిఇఓ ప్రత్యేక శ్రద్ధ వహించి, అన్ని విద్యా సంస్థల్లో స్వీప్ కార్యక్రమాలు అమలు అయ్యేలా చూడాలన్నారు. జిల్లాలోని విద్యా సంస్థల్లో క్యాంపస్ అంబాసిడర్లను నియమించటం, ఎలక్టోరల్ లిటరసీ క్లబ్‌లు ఏర్పాటు చేసి , ఓటర్లుగా నమోదు చేయటంతో పాటు ఎన్నికల్లో ఎన్నికల ఓటింగ్ లో పాల్గొనేలా చైతన్యపర్చాలని కలక్టరు సూచించారు. జిల్లాలో జరిగే స్వీప్ కార్యక్రమాన్ని అత్యంత ప్రాధాన్యతగా తీసుకొని రిటర్నింగ్ అధికారులు, మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఈ కార్యక్రమం అమలు పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఆయా నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు వారి పరిధిలోని ఓటర్ల జాబితాను సమగ్రంగా పరిశీలించి ఖచ్చితమైన ఓటర్ల జాబితా రూపొందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. బ్లాక్ లెవెల్‌లో ఏర్పాటు చేసిన సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని,ఆయా బ్లాకులపై పూర్తి అవగాహన కలిగించాలని కలక్టరు సూచించారు. జిల్లాలోని అన్ని నియోజకర్గాల రిటర్నింగ్ అధికారులు ఎన్నికల పనులు నిమిత్తం ప్రత్యేక టీములను వెంటనే ఏర్పాటు చేసుకోవాలని కూడా కలక్టర్ సూచించారు. అక్టోబరు నెల నుండి నియోజకవర్గాల వారీగా సమీక్షలు నిర్వహిస్తానని కూడా కలక్టర్ ఈ సందర్భంగా తెలిపారు. జిల్లాలో స్వీప్ కార్యక్రమాలను డిఆర్‌డిఏ ఆధ్వర్యంలో గ్రామ సమాఖ్య స్థాయిలో నిర్వహించాలని, అదే విధంగా గ్రామదర్శిని, హేపి సండేస్ వంటి కార్యక్రమాలలో కూడా స్వీప్ కార్యక్రమాల పై అవగాహన కల్పించాలన్నారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలో నియోజకవర్గ స్థాయి, మండల స్థాయి లలో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాలు ఏర్పాటు చేసి, ఆయా పార్టీల బ్లాక్ లెవెల్ ఏజెంట్లను నియమించేలా చూడాలన్నారు. ఓటర్ల జాబితా సవరణ లో భాగంగా పోలింగ్ స్టేషన్ మరియు గ్రామాల వారీగా ఎన్నికల కమీషన్ సూచించిన విధంగా జనాభా మరియు ఓటర్ల నిష్పత్తిని సరి చూడాలని కలక్టరు సూచించారు. రంపచోడవరం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఉన్న రెండు డివిజన్లలోని 11 మండలాల్లో ఎన్నికలకు సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించడానికి విలీన మండలాలతో కూడిన డివిజన్ కేంద్రమైన ఎటపాకలో ఎన్నికల సమన్వయ టీమును ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని కలక్టరు సూచించారు . అదే విధంగా జిల్లాలోని పార్లమెంట్ నియోజకవర్గ రిటర్నింగ్ అధికారులు కూడా సంబంధిత అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులతో ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేసి ఓటర్ల జాబితా సవరణ సమీక్షించాలన్నారు.

**అక్టోబరు 31వ తేదీ లోగా ఓటరుగా నమోదు కండి.**

జిల్లాలో జనవరి 1, 2019 నాటికి 18 సంవత్సరాలు నిండినా లేదా నిండుతున్నట్లయిన వారు అక్టోబరు 31లోగా ఓటరుగా నమోదు చేసుకోవచ్చని జిల్లా కలక్టర్ కార్తికేయ మిశ్రా సూచించారు. ఓటర్లుగా నమోదు చేసుకోవడానికి ఎలక్టోరల్ ఆఫీసరు, బూత్ లెవిల్ ఆఫీసరు వద్ద అన్నిరకాల దరఖాస్తు ఫారాలు లభిస్తాయని అదే విధంగా www.eci.nic.in వెబ్‌సైట్ నుండి ఫారాలను డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ఫారమ్ 6 ను ఉపయోగించి కొత్త పేరు నమోదు చేసుకోవడానికి ఒక శాసన సభ నియోజకవర్గం నుండి వేరే శాసన సభ నియోజకవర్గానికి చిరునామా మార్చుకోవచ్చని , ఫారం 7 లో ఓటర్ల జాబితాలో ప్రస్తుతమున్న పేరును తొలగించడానికి లేదా ఓటర్ల జాబితాలో పేరు చేర్చడానికి వ్యతిరేకంగా అభ్యంతరం తెలపడానికి వినియోగించవచ్చన్నారు. ఫారమ్ 8 లో ఓటర్ల జాబితాలో మార్పులు, దిద్దుబాటు కోసం వినియోగించవచ్చని, ఫారమ్ 8-ఎ లో అదే శాసన సభ నియోజకవర్గ పరిధిలో చిరునామా మార్పు , బదిలి కోసం వినియోగించవచ్చన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో జేసి ఎ.మల్లిఖార్జున, జేసి-2 సిహెచ్.సత్తిబాబు, డిఆర్‌ఓ ఎస్‌విఎస్ సుబ్బలక్ష్మి, పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

( సమాచార శాఖ చే జారీ )